నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

**కేజీ బాలకృష్ణన్ కమిటీ**
మతాన్ని మార్చుకున్న దళితులకు రిజర్వేషన్ కల్పించాలా? వద్దా? అనే అంశంపై ఏర్పాటు చేసిన కేజీ బాలకృష్ణన్ కమిటీ గడువును 2025, అక్టోబర్ 10 వరకు పొడిగించారు.

nipuna
Every Wednesday Free Supplement
05.
4 డిసెంబర్ 2024
పేజీలు 12

- భారత్‌ను ట్రకోమా రహిత దేశంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది.
- ఎంపాక్స్‌ను అడ్డుకోడానికి బావరిన్ నార్డిక్ రూపొందించిన వ్యాక్సిన్‌కు ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆమోదం తెలిపింది.
- మలేరియా రహిత దేశంగా కెబో వెర్డె నిలిచింది. ఈ ఘనతను దక్కించుకున్న మూడో ఆఫ్రికా దేశం.
- బెంగళూర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ న్యూరో సైన్సెస్‌కు నెల్సన్ మండేలా అవార్డ్‌ను ప్రకటించారు.
- సంప్రదాయ ఔషధాలపై ప్రయోగాలు చేపట్టేందుకు నూతన కేంద్రంగా హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ హెరిటేజ్‌ను ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎంపిక చేసింది.

**ప్రపంచ వాణిజ్య సంస్థ**
- రెమిటెన్స్‌లో భారత్ అగ్రస్థానంలో ఉందని నివేదికను అందించింది. అలాగే డిజిటల్ సేవల ఎగుమతిలో భారత్ అగ్రస్థానంలో ఉందని వెల్లడించింది.




- ప్రపంచ వాణిజ్య సంస్థలో కొత్తగా కోమోరస్, తైమూర్ లెస్తే దేశాలు చేరాయి.
- భారత్ తరపున శాశ్వత ప్రతినిధిగా ప్రపంచ వాణిజ్య సంస్థలో సెంథిల్ పాండ్యన్ నియమితులయ్యారు.

**ఇంటర్ టెలీకమ్యూనికేషన్ యూనియన్**
- సైబర్ భద్రతకు సంబంధించిన సూచీని విడుదల చేసింది. చట్టబద్ధత, సాంకేతికత, సామర్థ్య అభివృద్ధి, సహకారం, వ్యవస్థ నిర్మాణం తదితర అంశాల ఆధారంగా మూడు అంచెలుగా దేశాలను విభజించింది. సైబర్ భద్రత మెరుగ్గా ఉన్న తొలి అంచెలో భారత్‌తో సహా 46 దేశాలున్నాయి.
- ప్రపంచ టెలీకమ్యూనికేషన్ ప్రామాణీకరణ సమావేశాలు అక్టోబర్‌లో న్యూఢిల్లీలో నిర్వహించారు.

**ఇంటర్ పార్లమెంటరీ యూనియన్**
- జమైకా తిరిగి సభ్యత్వాన్ని పొందింది. ఈ సంస్థకు సంబంధించి 149వ సమావేశం నిర్వహించారు. భారత్ తరపున లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా పాల్గొన్నారు.

**ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల మండలి**
- పాకిస్థాన్‌లో ప్రాథమిక హక్కులు అమలు కావడం లేదని, మహిళల పట్ల ఇంకా వివక్ష కొనసాగుతుందని అలాగే ఆ దేశంలోని మైనారిటీలపై దాడులు పెరుగుతున్నాయని ఒక సమీక్షలో పేర్కొంది.

**అంతర్జాతీయ కార్మిక సంస్థ**
- దేశంలో కుటుంబ బాధ్యతలతో 53% మంది మహిళలు శ్రామిక శక్తి వెలుపల ఉన్నారని అంతర్జాతీయ కార్మిక సంస్థ విడుదల చేసిన నివేదికలో పేర్కొంది.

**ప్రపంచ మేధో మదన సంస్థ**
- మేధో హక్కుల కోసం దరఖాస్తు చేసుకోవడంలో భారత్ మంచి పురోగతి సాధించింది. సంఖ్య ఆధారంగా చూస్తే దరఖాస్తు చేసుకున్న దేశాల జాబితాలో భారత్ ఆరో స్థానంలో ఉంది. 2023లో భారత్ దాదాపు పేటెంట్ హక్కుల కోసం చేసుకున్న దరఖాస్తుల సంఖ్య 64,480.

**జంతు ఆరోగ్య ప్రపంచ సంస్థ**
- హర్యానాలోని ఐసీఏఆర్-నేషనల్ రీసెర్చ్ సెంటర్ ఆన్ ఈక్విన్స్‌కు ప్రయోగ శాల స్థాయిని జంతు ఆరోగ్య ప్రపంచ సంస్థ కల్పించింది.

## లాసేన్ కేంద్రంగా పనిచేసే సంస్థలు

**ఇంటర్నేషనల్ ఒలింపిక్ కమిటీ**
- ఇందులో భారత్ తరపున నీతా అంబాని మరోసారి ఎన్నికయ్యారు. అలాగే ఈ ఏడాది ఒలింపిక్స్ ప్రారంభ వేడుకల్లో పాల్గొనకుండా రష్యా, బెలారస్‌ను సస్పెండ్ చేశారు.
- ఒలింపిక్ ఆర్డర్ అవార్డ్‌ను అభినవ్ బింద్రాకు ప్రకటించారు.
- వచ్చే ఏడాది ఒలింపిక్ ఈ స్పోర్ట్స్‌ను సౌదీ అరేబియాలో నిర్వహించనున్నారు.

## గ్లాండ్ ఆధారిత సంస్థ

**ఐయూసీఎన్**
- ఐయూసీఎన్ ఇచ్చే హ్యారీ మెసెల్ అవార్డ్ అసోం రాష్ట్రానికి చెందిన బిబబ్ కుమార్ తలూక్‌దార్‌కు దక్కింది.

**దుబాయ్ కేంద్రంగా పనిచేసే సంస్థ**

**యాంటీ కరప్షన్ యూనిట్**
- ఐసీసీ యాంటీ కరప్షన్ యూనిట్‌కు స్వతంత్ర చైర్మన్‌గా శ్రీలంకకు చెందిన సుమతి ధర్మవర్దనె నియమితులయ్యారు.
- మహిళలు, పురుష క్రికెట్ పోటీలకు ఇరు జట్లకు మానంగా ప్రైజ్‌మనీని ప్రకటించింది. లింగ సమానత్వం సాధించడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకుంది.
- ఐసీసీ అధ్యక్షుడిగా జై షా ఎన్నికయ్యారు.

## పారిస్ కేంద్రంగా పనిచేసే సంస్థలు

**యునెస్కో**
- ఒడిశాలోని 24 గ్రామాలను సునామీ సంసిద్ధత గ్రామాలుగా గుర్తించింది. ఇండోనేషియాలో నవంబర్ 11న నిర్వహించిన ప్రపంచ సునామీ సింపోజియమ్‌లో చర్చ అనంతరం ఈ గ్రామాల ఎంపిక జరిగింది.
- 46వ యునెస్కో సమావేశం తొలిసారి భారత్‌లో నిర్వహించారు. జూలై 21 నుంచి 31 వరకు ఇది కొనసాగింది. అసోంలోని మొయిడమ్స్‌ను వారసత్వ సంపద జాబితాలో చేర్చింది. దీంతో ఈ జాబితాలో భారత్ నుంచి 43 ప్రదేశాలకు చోటు లభించింది.
- రామ్‌చరిత్‌మానస్, పంచతంత్ర, సహృదయలోకలోకాన అనే పుస్తకాలను యునెస్కోకు చెందిన ఆసియా-పసిఫిక్ రీజినల్ రిజిస్టర్‌లో చేరుస్తూ యునెస్కో నిర్ణయం తీసుకుంది.



- ప్రపంచ పత్రికా స్వేచ్ఛా అవార్డ్‌ను ఈ ఏడాది పాలస్తీనా జర్నలిస్ట్‌లకు యునెస్కో ప్రకటించింది. అలాగే పత్రికా స్వేచ్ఛా సూచీలో భారత్ 159వ స్థానంలో ఉంది. గతంలో 161వ స్థానంలో నిలిచింది.
- హిందూ మహాసముద్రంలోని మూడు ప్రదేశాలకు భారత్ సూచించిన పేర్లను యునెస్కోకు చెందిన ఇంటర్నేషనల్ హైడ్రోగ్రాఫిక్ ఆర్గనైజేషన్ అంగీకరించింది. అశోక సీమౌంట్, చంద్రగుప్తా రిడ్జ్, కల్పతరు రిడ్జ్ అని పేరు పెట్టింది.

**ఎఫ్ఏటీఎఫ్**
- యూఏఈ, టర్కీ పేర్లను గ్రే లిస్ట్ నుంచి ఫైనాన్షియల్ టాస్క్‌ఫోర్స్ తొలగించింది.

**ఇంటర్నేషనల్ ఆస్ట్రానామికల్ యూనియన్**
- అంతరిక్షంలోని ఒక గ్రహ శకలానికి ప్రొఫెసర్ జయంత్ మూర్తి పేరును పెట్టేందుకు ఈ సంస్థ అంగీకరించింది. అలాగే చంద్రయాన్-3 కాలుమోపిన ప్రదేశానికి శివశక్తి పాయింట్‌గా పెట్టిన పేరుకు కూడా ఆమోదం తెలిపింది.

## మాడ్రిడ్ కేంద్రంగా పనిచేసే సంస్థలు

**ఐక్యరాజ్య సమితి ప్రపంచ పర్యాటక సంస్థ**
- ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ జిల్లాలో ఉన్న దుద్‌మరస్ అనే గ్రామం ఐక్యరాజ్య సమితి గ్రామీణాభివృద్ధి పర్యాటక అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఎంపికయ్యింది.

## రోమ్ కేంద్రంగా పనిచేసే సంస్థలు

**ప్రపంచ ఆహార-వ్యవసాయ సంస్థ**
- ప్రపంచ వ్యాప్త జీడీపీలో వ్యవసాయ రంగం వాటా 2000 నుంచి 4% ఉందని ఎఫ్ఏవో గణాంకాల సంస్థ పేర్కొంది. అలాగే వ్యవసాయ రంగంలో 2000లో 40% మంది పని చేస్తుండగా 2022 నాటికి 26 శాతానికి తగ్గిందని వెల్లడించింది. సేవా రంగం తర్వాత అత్యధికంగా ఉద్యోగాలు కల్పిస్తున్నది వ్యవసాయ రంగమే.
- ఏటా ఇచ్చే వంగరి మథాయ్ ఫారెస్ట్ చాంపియన్ అవార్డ్



ఈ ఏడాది నిడా కొల్లడోకు ప్రకటించారు.

**ప్రపంచ ఆహార సంస్థ**
- అన్నపూర్తి పేరుతో ఒడిశా రాష్ట్రంలో కొత్త ప్రాజెక్ట్‌ను చేపట్టింది. ఆహార ధాన్యాల ఏటీఎంగా దీన్ని చెప్పవచ్చు. జాతీయ ఆహార భద్రతా చట్టం అమల్లో ఇది భాగం.

## బ్రసెల్స్ కేంద్రంగా పనిచేసే సంస్థలు

**నాటో**
- 32వ దేశంగా స్వీడన్ చేరింది. అలాగే నాటో కొత్త అధ్యక్షుడిగా మార్క్ రుట్టే నియమితులయ్యారు.

**యూరోపియన్ పార్లమెంట్**
- రాబర్టా మెట్సోలా యూరోపియన్ పార్లమెంట్ అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. అలాగే వాయు కాలుష్య నియంత్రణకు కఠిన చట్టాన్ని ఈయూ పార్లమెంట్ ఆమోదించింది.




## ది హేగ్ కేంద్రంగా పనిచేసే సంస్థలు

**ఐసీజే**
- ఐక్యరాజ్య సమితి అంగాల్లో ఇది కూడా ఒకటి. దీనికి అధ్యక్షుడిగా నవాఫ్ సలాం ఎన్నికయ్యారు. అలాగే జెరూసలేంలో పశ్చిమ బ్యాంక్ నుంచి ఇజ్రాయెల్ నిష్క్రమించాలని అంతర్జాతీయ న్యాయస్థానం ఆదేశించింది.

**ఐసీసీ**
- ఇజ్రాయెల్ నాయకులు నెతన్యాహూ, గలాంట్‌పై అంతర్జాతీయ క్రిమినల్ కోర్ట్ అరెస్ట్ వారెంట్‌ను జారీ చేసింది.

## భారత్ కేంద్రంగా పనిచేసే సంస్థలు

**అంతర్జాతీయ సౌర కూటమి**
- అంతర్జాతీయ సౌర కూటమికి మరోసారి భారత్ నాయకత్వం వహించనుంది. సహాయ అధ్యక్ష పదవి ఫ్రాన్స్‌కు దక్కింది. భారత్‌కు చెందిన ఆశిష్ ఖన్నా అధ్యక్షుడిగా కొనసాగుతారు.
- 104వ దేశంగా అర్మేనియా చేరింది.
- ప్రపంచ బ్యాంక్‌కు చెందిన మల్టీలేటరల్ ఇన్వెస్ట్‌మెంట్ గ్యారంటీ ఏజెన్సీ, ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్ కొత్త నిధి ఏర్పాటును ప్రకటించాయి.




**ప్రపంచ జీవ ఇంధన కూటమి**
- ఈ కూటమికి చెందిన సచివాలయాన్ని భారత్‌లో ఏర్పాటు చేసేందుకు వచ్చిన ప్రతిపాదనకు భారత్ ఆమోదం తెలిపింది.

## బంగ్లాదేశ్ కేంద్రంగా పనిచేసే సంస్థలు

**బిమ్‌స్టెక్**
- బిమ్‌స్టెక్ ఎనర్జీ సెంటర్‌ను బెంగళూరులో ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు ఒప్పందం కుదిరింది.
- బిమ్‌స్టెక్ సెక్రటరీ జనరల్‌గా ఇంద్రమణి పాండే నియమితులయ్యారు.
- మే 20న బిమ్‌స్టెక్ చార్టర్ అమల్లోకి వచ్చింది.

**మనీలా కేంద్రంగా పనిచేసే సంస్థలు**

**ఏడీబీ**
- ప్రాంతీయేతర సభ్య దేశంగా ఇజ్రాయెల్ చేరింది. ఇందులో చేరిన 69వ దేశం ఇది.
- ఏడీబీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా వికాస్ శీల్ నియమితులయ్యారు.
- ఏడీబీ భారత కంట్రీ డైరెక్టర్‌గా మియో వోకా నియమితులయ్యారు.

## ఇతర సంస్థలు

**జీ-20**
- సుస్థిర గ్రహానికి ప్రపంచాన్ని నిర్మించడం అనే ఇతివృత్తంతో జీ-20 సమావేశాలు బ్రెజిల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకలి, పేదరికం లేకుండా చేసేందుకు ప్రపంచ కూటమిని ఏర్పాటు చేశారు. అలాగే పర్యావరణ మార్పును అడ్డుకొనేందుకు ఒక టాస్క్‌ఫోర్స్‌ను కూడా ఏర్పాటు చేశారు.

**ఇంటర్నేషనల్ మెడికల్ డివైజ్ రెగ్యులేటర్స్ ఫోరం**
- 2011లో ఏర్పాటు చేసిన ఈ సంస్థలో భారత్ ఇటీవల సభ్యత్వాన్ని పొందింది.

**బ్రిక్స్ సమావేశం**
- ప్రపంచ భద్రత, అభివృద్ధి, బహుళత్వాన్ని బలోపేతం చేయాలనే ఇతివృత్తంతో 16వ బ్రిక్స్ సమావేశాలు అక్టోబర్ 22 నుంచి 24 వరకు రష్యాలోని కజాన్‌లో నిర్వహించారు.
- బ్రిక్స్ అభివృద్ధి బ్యాంక్‌లో అల్జీరియా చేరింది.

**కొలంబో సెక్యూరిటీ కాంక్లేవ్**
- ఈ కూటమిలో భారత్, శ్రీలంక, మాల్దీవ్స్, మారిషస్ ఉన్నాయి. కొత్తగా బంగ్లాదేశ్ చేరింది. ఈ కూటమి సచివాలయాన్ని కొలంబోలో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

# జాతీయం

**ఎన్నికలు**
- లోక్‌సభతో పాటు పలు రాష్ట్రాల శాసన సభలకు ఈ ఏడాది ఎన్నికలు జరిగాయి. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ మార్చి 16న వెలువడింది. ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకు వేర్వేరు దశల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. జూన్ 4న ఫలితాలు వెలువడ్డాయి. భారతీయ జనతా పార్టీ అతి ఎక్కువ సీట్లను గెలుచుకుంది. అయితే తగినంత మెజారిటీ రాకపోవడంతో ఇతర మిత్రపక్షాలతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. భారతీయ జనతా పార్టీకి 240, కాంగ్రెస్‌కు 99 స్థానాలు దక్కాయి. లోక్‌సభ స్పీకర్‌గా వరుసగా రెండోసారి ఓం బిర్లా ఎన్నికయ్యారు. అరుణా



చల్ ప్రదేశ్‌లోనూ బీజేపీ గెలిచింది. పెమాఖండూ ముఖ్యమంత్రి అయ్యారు. సిక్కింలో సిక్కిం క్రాంతికారి మోర్చా విజయం సాధించింది. ప్రేమ్‌సింగ్ తమాంగ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి విజయం సాధించింది. మరోసారి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఒడిశాలో కూడా బీజేపీ విజయం సాధించింది. జమ్మూ కశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతంలో తొలిసారి ఎన్నికలు జరగగా అక్కడ నేషనల్ కాన్ఫరెన్స్ విజయం సాధించింది. ఒమర్ అబ్దుల్లా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. హర్యానా, మహారాష్ట్రలో భారతీయ జనతా పార్టీ విజయం సాధించింది. జార్ఖండ్‌లో జేఎంఎం విజయం సాధించడంతో హేమంత్ సొరేన్ ముఖ్యమంత్రి అయ్యారు.